

మానకొండూర్: కుటుంబసభ్యులతో కలిసి ఓటు వేసిన అనంతరం సిరాగుర్తును చూపుతున్న బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీఆర్



నగరంలోని ముకరంపురలో మల్టీపర్పస్ పాఠశాలలో ఓటు హక్కును వినియోగించుకున్న ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్‌కుమార్ దంపతులు



నగరంలోని క్రిస్టియన్ కాలనీలో కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్న అనంతరం సిరాగుర్తును చూపుతున్న మంత్రి గంగుల కమలాకర్

# ఓటేసిన ప్రముఖులు

- కరీంనగర్‌లో మంత్రి గంగుల, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్
- సింగాపురంలో ఎమ్మెల్యే సతీశ్‌కుమార్
- బూరుగుపల్లిలో ఎమ్మెల్యే సుంకె
- అల్గునూరులో ఎమ్మెల్యే రసమయి
- వీణవంకలో మండలి విప్ కౌశిక్‌రెడ్డి

కరీంనగర్, నవంబర్ 30 (నమస్తే తెలంగాణ) : జిల్లాకు చెందిన ప్రముఖులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కరీంనగర్‌లోని క్రిస్టియన్ కాలనీలోని ఒకేషనల్ కాలేజీలో బీఆర్ ఎస్ అభ్యర్థి, మంత్రి గంగుల కమలాకర్ తన కుటుంబ సభ్యులతో కలిసి ఓటు వేశారు. ముకరం పురలోని మల్టీపర్పస్ స్కూల్లో రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్ తన సతీమణితో కలిసి ఓటు హక్కు వినియోగించు కున్నారు. అల్గునూర్‌లో మానకొండూర్ ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ అభ్యర్థి రసమయి బాలకిషన్ తన ఓటు హక్కును వినియోగించుకోగా, హుజూరాబాద్ మండలం సింగాపూర్‌లో హుస్నాబాద్ అభ్యర్థి, ఎమ్మెల్యే వొడితల సతీశ్‌కుమార్, గంగాధర మండలం బూరుగుపల్లిలో చొప్పదండి ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ అభ్యర్థి సుంకె రవిశంకర్ తన కుటుంబ సభ్యులతో కలిసి ఓటు వేశారు. హుజూరాబాద్ బీఆర్‌ఎస్ అభ్యర్థి, మండలి విప్ పాడి కౌశిక్‌రెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి వీణవంక మండల కేంద్రంలో ఓటు వేశారు. రాష్ట్ర టూరిజం డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ తన సతీ మణితో కలిసి వీణవంక మండలం హిమ్మత్‌నగ ర్‌లో, బీసీ కమిషన్ చైర్మన్ వకుళాభరణం కృష్ణమో హన్ తన కుటుంబంతో కలిసి హుజూరాబాద్ పట్ట ణంలో ఓటు హక్కును వినియోగించుకున్నారు.



ఇల్లందకుంట: ఓటు హక్కు వినియోగించుకున్న జడ్పీ చైర్‌పర్సన్ విజయ



గన్నేరువరం: జంగపల్లిలో మోడల్ పోలింగ్ కేంద్రం వద్ద మహిళలకు నమస్కరిస్తున్న మానకొండూర్ బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్



ఓటు వేసిన అనంతరం పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్



వీణవంక: కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్న బీఆర్‌ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి



సైదాపూర్: దుద్దనపల్లిలో కార్యకర్తలతో హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీశ్‌కుమార్



వీణవంక:హిమ్మత్‌నగర్‌లో ఓటు హక్కును వినియోగించుకున్న టీఎస్‌టీడీసీ చైర్మన్ గెల్లు శ్రీనివాస్‌యాదవ్-శ్వేత దంపతులు



నగరంలోని రాంనగర్‌లో తల్లిదండ్రులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్న రాష్ట్ర చలన చిత్రాభివృద్ధి సంస్థ చైర్మన్ అనిల్ కూర్మాచలం



గంగాధర: బూరుగుపల్లిలో కుటుంబ సభ్యులతో కలిసి ఓటు వేసిన అనంతరం సిరాగుర్తును చూపుతున్న చొప్పదండి అభ్యర్థి, ఎమ్మెల్యే సుంకె రవిశంకర్



హుజూరాబాద్ రూరల్: సింగాపూర్‌లో కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కు వినియోగించుకున్న అనంతరం సిరాగుర్తును చూపుతున్న కెప్టెన్ దంపతులు

## పథకాలే గెలిపిస్తాయి

- హుజూరాబాద్ బీఆర్‌ఎస్ అభ్యర్థి 'పాడి'

హుజూరాబాద్‌టౌన్, నవంబర్ 30: రాష్ట్రంలో బీఆ ర్‌ఎస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలే తనను గెలిపిస్తాయని హుజూరాబాద్ అభ్యర్థి పాడి కౌశి క్‌రెడ్డి అన్నారు. గురువారం రాత్రి ఆయన పట్టణంలో మాట్లాడుతూ, హుజూరాబాద్ నియోజకవర్గంలో తనకు ఓటు వేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల మద్దతుతో తాను విజయం సాధిస్తానని ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల సందర్భంగా తనతో కలిసి పని చేసిన కార్యకర్తలు, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## అభివృద్ధికే ప్రజలు ఓటు వేస్తరు

- కరీంనగర్ బీఆర్‌ఎస్ అభ్యర్థి, మంత్రి గంగుల

కార్పొరేషన్, నవంబర్ 30 : రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలన్న ఉద్దేశంతో ఈ ఎన్నికల్లో ప్రజలు అభివృద్ధికి ఓటు వేస్తారని కరీంనగర్ బీఆర్‌ఎస్ అభ్యర్థి, మంత్రి గంగుల కమలాకర్ ధీమా వ్యక్తం చేశారు. గురువారం నగరంలోని క్రిస్టియన్ కాలనీ లోని పోలింగ్ బూత్‌లో తన కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియో గించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజలు ఓటు హక్కును విని యోగించుకొని సరైన ప్రభుత్వాన్ని ఎన్నుకో వడం ఎంతో ముఖ్యమన్నారు. అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా కల్పించిన ఓటును ప్రతి ఒక్కరూ వినియోగించుకుంటున్నారని తెలి పారు. నియోజకవర్గంలోని పలు బూత్ లలో లైటింగ్ వ్యవస్థ సరిగా లేదని తన దృష్టికి రాగా వెంటనే ఆర్‌వోలకు సమా చారం ఇచ్చామని, అందుకు తగినట్లుగా చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు.